www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

నల్లగొండ | సంపుటి : 1 | సంచిక : 3 | పేజీలు : 4 | ఎడిటర్ : పరమేష్ | సోమవారం 13 అక్టోబర్ 2025 | వెల : 4/-

# బీసీ రిజర్వేషన్లతో పార్టీల 'రాజకీయం'!





గాల్లో కత్తులు దూయడం... శూన్యంలో యుద్ధాలు చేయడం రాజకీయ పార్టీలు, నేతలకు అలవాటైన విద్యే. తెలంగాణ స్థానిక ఎన్నికల వ్యవహారం ఇప్పుడు దీన్నే నిరూపిస్తోంది. అన్ని పార్టీలకూ తుది పరిణామం ఏమిటన్నది స్పష్టంగా తెలిసినా అందరూ ఏమీ తెలియనట్టే వ్యవహరిస్తూంటారు. ప్రత్యర్థులపై పైచేయికి వ్యూహాలు పన్నుతూంటారు. నిర్దిష్ట గడువులోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్వహణపై చిత్తశుద్ధి ఉంటే ఉండవచ్చు కానీ ఎన్నికల్లో అధిపత్యానికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం చేయాలని సంకల్పించారు. అసెంబ్లీలో బిల్లులు పాస్ చేశారు.



## రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?'
- బీజేపీ.. బీసీ వ్యతిరేక పార్టీ.. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది
- ఢిల్లీకి వెళ్తాం. సుప్రీంకోర్టు తలుపు తడుతాం
- ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు మేం భయపడం
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై మా చిత్తశుద్ధి ప్రజలకు తెలుసు
- బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం

హైదరాబాద్

యూపీఏ హయంలో చారిత్రాత్మక చట్టాలు అమల్లోకి వచ్చాయని చెప్పుకొచ్చారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఇదే సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్టు తెలిపారు. బీజేపీ.. బీసీ వ్యతిరేక పార్టీ.. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. టీపీసీసీ - మిగతా3లో

## ఎస్సారెస్పీ-2కి ఆర్‌డీఆర్



- ఎస్సారెస్పీ-2కి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు: రేవంత్‌రెడ్డి
- ఆనాటి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టును తీసుకొచ్చారు
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా ఉన్నా దామోదర్ రెడ్డి.. తన ఆస్తులు నల్గొండ, ఖమ్మం జిల్లా ప్రజలకే అంకితం చేశారు
- భవిష్యత్తులో ఏ అవకాశం వచ్చినా దామోదర్ రెడ్డి కుటుంబానికి గాంధీ కుటుంబం అండగా ఉంటుంది
- కాంగ్రెస్ పార్టీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

సూర్యాపేట

ఎస్సారెస్పీ స్టేజ్ -2పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ -2కి ఆర్డీ ఆర్ స్టేజ్ 2 - గా నామకరణం చేస్తూ 24 గంటల్లోగా జీవో ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంపై పోరాడి ఎస్సారెస్పీ స్టేజ్ -2ని సాధించి గోదావరి జలాలు రప్పించడంలో దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని ప్రశంసించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా ఉన్నా దామోదర్ రెడ్డి.. తన ఆస్తులు నల్గొండ, ఖమ్మం జిల్లా ప్రజలకే అంకితం చేశారని కొనియాడారు. భవిష్యత్తులో ఏ అవకాశం వచ్చినా దామోదర్ రెడ్డి కుటుంబానికి గాంధీ కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటిచ్చారు. ఆదివారం తుంగతుర్తిలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాపసభ జరిగింది. దామోదర్‌రెడ్డి - మిగతా3లో



## ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

ఈజిప్ట్ వేదికగా ఇజ్రాయెల్ గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది.
మరోవైపు.. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం.



## సైనిక స్థావరాలపై తాలిబన్‌ల దాడి

58 మంది పాక్ సైనికులు మృతి

పాక్ సేనలు అఫ్గాన్ రాజధాని కాబూల్‌పై

## తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటు..



### ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య..
### వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని

హైదరాబాద్

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో 'తెలంగాణ బీసీ జేఏసీ' ఏర్పాటు చేశారు. జేఏసీ ఛైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య, వైస్ ఛైర్మన్‌గా వీజీ నారగోని వ్యవహరించనున్నారు. బీసీ జేఏసీలో ముఖ్యమైన ఆరుగురితో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీల నినాదాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే.. కేంద్రంపై ప్రభావం పడుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఏ అంశం మీద కోర్టు స్టే ఇచ్చిందని కృష్ణయ్య ప్రశ్నించారు. " ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక స్టే ఇవ్వకూడదు. బీసీలకు న్యాయం కోసం ఈ నెల 18న బంద్‌కు పిలుపునిచ్చాం. అన్యాయాన్ని 76 ఏళ్లుగా బీసీలు భరిస్తూ వస్తున్నారు.

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.



డైనమిక్

CELL : 96523 03089

# ఎస్సారెస్పీ ఫేస్-2కి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి పేరు





**ఫ్లోరైడ్ భూతాన్ని తరిమిన దామోదర్ సేవలకు న్యాయం %-% సీఎం రేవంత్‌రెడ్డి**

**24 గంటల్లో జీవో విడుదల %-% ప్రాజెక్టు పనులు వేగవంతం చేయనున్న ప్రభుత్వం**

**డైనమిక్,సూర్యాపేట బ్యూరో :** రాష్ట్రానికి అపారమైన సేవలు చేసిన దివంగత నేత రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి గారి స్మరణలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పెద్ద నిర్ణయం తీసుకున్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) ఫేస్%-%2ను ఇకపై రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు గా నామకరణం చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత నేత సంతాప సభలో పాల్గొన్న ఆయన, రామ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి గారు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు అని గుర్తుచేశారు.

**ఫ్లోరైడ్ బాధలకు శాశ్వత పరిష్కారం ఇచ్చిన దామోదర్**

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, "ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ అనే భూతాన్ని తరిమేయడంలో దామోదర్‌రెడ్డి గారి పాత్ర అపూర్వం. ఎస్ఆర్ఎస్పీ జలాలను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో ఆయన కృషి అపారమైనది. ప్రజల ఆరోగ్యం కోసం, రైతుల నీటి అవసరాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం" అని అన్నారు. ఆ సేవలను గుర్తిస్తూ ఎస్ఆర్ఎస్పీ ఫేస్%-%2 ప్రాజెక్టుకు ఆయన పేరును పెట్టడం ద్వారా ప్రభుత్వం ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నదని తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోను 24 గంటల్లోనే విడుదల చేస్తామని ముఖ్యమంత్రి



ప్రకటించారు.

**ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్సారెస్పీ ప్రాజెక్టులో పూడికతీత పనులు, కాలువల లైనింగ్, సదుపాయాల మెరుగుదల వంటి కార్యక్రమాలను తక్షణం ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తోందని చెప్పారు. "దామోదర్‌రెడ్డి కలల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో మలచడం మన బాధ్యత. ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీరుస్తూ ఆ ప్రాజెక్టు నుంచి ప్రతి ఎకరాకు నీరు అందేలా చేస్తాం," అని సీఎం స్పష్టం చేశారు. రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అన్ని ధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**'మహానేతకు ఇది నిజమైన ఘన నివాళి'**

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, "రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి కేవలం రాజకీయ నాయకుడు కాదు ప్రజాసేవకుడు. ఆయన ప్రజల కోసం నడిచిన మార్గం మనందరికీ ఆదర్శం. ఆయన పేరుతో ప్రాజెక్టును నామకరణం చేయడం ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం ఇచ్చే నిజమైన గౌరవం," అని పేర్కొన్నారు.

**సభలో పాల్గొన్న మంత్రులు**

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, రోడ్లు%-%భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నేతల ప్రశంసలు

సభలో మాట్లాడిన మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ, "దామోదర్‌రెడ్డి తన జీవితం మొత్తాన్ని ప్రజల సేవకే అంకితం చేశారు. ఆయనతో పనిచేసిన జ్ఞాపకాలు మనందరికీ గర్వకారణం," అని అన్నారు. ఎంఎల్సీ శంకర్ నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంఎల్సీ అద్దంకి దయాకర్, కూనమనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, రాగమయి తదితరులు మాట్లాడుతూ, దామోదర్‌రెడ్డి ప్రజాసేవలను ప్రశంసించారు.

**ప్రజలందరి మదిలో చిరస్థాయిగా**

సంతాప సభలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. సభ అంతటా దామోదర్‌రెడ్డి పేరు నినాదాలు మార్మోగాయి. ప్రజలు కన్నీరు మున్నీరు అయ్యారు. తుంగతుర్తి కేంద్రం ఎర్రచందనం పూలతో సత్కరించిన నాయకుడి జ్ఞాపకాలతో కదిలిపోయింది.

"ప్రజల కోసం జీవించిన నేత%ౌ% ప్రజల పేరుతో నిలిచిపోతారు"

దామోదర్‌రెడ్డి పేరు ప్రాజెక్టుకు పెట్టడం ద్వారాఆయన చేసిన త్యాగాలు, ప్రజా సేవ, అభివృద్ధి పట్ల నిబద్ధత ఇక శాశ్వతంగా సూర్యాపేట మట్టిలో ప్రతిధ్వనించనున్నాయి.

# గుమ్మల మోహన్‌రెడ్డికే డిసిసి ఇవ్వాలని పార్టీ శ్రేణుల డిమాండ్

## ఏఐసీసీ అబ్జర్వర్ బిశ్వరంజన్ మహంతికి భారీగా వినతిపత్రాల వెల్లువ





**డైనమిక్,నల్లగొండబ్యూరో** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవి గుమ్మల మోహన్‌రెడ్డికే ఇవ్వాలని పార్టీ శ్రేణులు ముకుమ్మడిగా డిమాండ్ చేశారు. రెండు రోజులుగా కొనసాగుతున్న అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులు ఏకగ్రీవంగా ఆయనకే మద్దతు తెలిపారు. శనివారం నల్లగొండ నియోజకవర్గ కార్యకర్తలతో మొదలైన అభిప్రాయ సేకరణ కార్యక్రమం, ఆదివారం బ్లాక్ కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ నాయకులతో కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి, అబ్జర్వర్ ఇంద్రకరణ్ రెడ్డిలకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో వినతిపత్రాలు అందజేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా గుమ్మల మోహన్‌రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. "డిసిసి పదవి గుమ్మలకే ఇవ్వాలి, ఆయనే క్షేత్రస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించగలరు" అని నాయకులు ఒకే స్వరంగా చెప్పారు. అభిప్రాయ సేకరణ సందర్భంగా అబ్జర్వర్లు ఇతర పేర్లను సూచించాలని కోరినా, నేతలు గుమ్మల మోహన్‌రెడ్డి పేరునే ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు కూడా వినతిపత్రాలు సమర్పించారు.

**అభిప్రాయ సేకరణలో పాల్గొన్న ముఖ్య నాయకులు**

మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, ఆర్టీఏ డైరెక్టర్ కుసుకుంట్ల రాజిరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, సమద్, కరుణాకర్ రెడ్డి, బాబా, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఆమేర్, బొజ్జ శంకర్, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జిల్లా జనరల్ సెక్రటరీ జహంగీర్ బాబా, దుబ్బ అశోక్ సుందర్, చింత యాదగిరి, కొప్పు నవీన్ గౌడ్, ఉప్పునూతల వెంకన్న, వెంకట్ రెడ్డి, ఈశ్వర్, గోపాల్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రమకు తగ్గ వేతనం లేని మున్సిపల్ కార్మికుల బతుకులు?





**రెండవ పీఆర్సీలో కనీస వేతనం ?26 వేలుగా నిర్ణయించాలి : తుమ్మల వీరారెడ్డి**

**డైనమిక్,నల్గొండబ్యూరో** మున్సిపల్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం లేకపోవడం దారుణమని, కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేసి రెండవ పీఆర్సీలో కనీస వేతనం ?26,000గా నిర్ణయించాలని సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నల్గొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో జరిగిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా 5వ మహాసభలో ఆయన మాట్లాడుతూ ు "ధరలు విపరీతంగా పెరిగినా వేతనాలు పెరగడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కార్మికులకు ?24,500 ఇస్తున్నారు, కానీ తెలంగాణలో మాత్రం వేతనాల పెంపు జరగలేదు" అన్నారు. కార్మికులకు పని భద్రత, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని, కాంట్రాక్ట్%-%ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత నియామకాలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభంలో యూనియన్ జెండాను తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సంతోష్, శ్రీనివాస్, లక్ష్మమ్మ, పొట్ట తారమ్మ, ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య, జక్కల రవికుమార్, చిలుముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి దశదిన కర్మలో నేతల శ్రద్ధాంజలి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**డైనమిక్, సూర్యాపేట బ్యూరో** తుంగతుర్తి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మ తుంగతుర్తి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరై దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ఆయన దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై దామోదర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలని డిమాండ్




**డైనమిక్ ,సిద్ధిపేట జిల్లా** స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని ముగ్గురు పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటిక్యాల గ్రామంలో వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తున్న ఇద్దరు పిల్లల నిబంధన వల్ల అనేక మంది ప్రజా సేవాభిలాషులు పోటీకి దూరమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఈ నిబంధనను రద్దు చేశారు. అదేవిధంగా తెలంగాణలో కూడా ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసి ముగ్గురు పిల్లల తల్లిదండ్రులకు కూడా ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం" అని తెలిపారు. వారు హెచ్చరిస్తూ, "ఈ డిమాండ్‌పై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు పిల్లల తల్లిదండ్రుల జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల దాసు, కర్కపట్ల కనకరాజు, బైరు బిక్షపతి, కర్రోళ్ల శ్రీనివాస్, కర్కపట్ల నర్సింలు, గడ్డమీది ఎల్లయ్య, కర్రోళ్ల మల్లేశం, మన్నె అశోక్, జంగారెడ్డిపల్లి దేవదాస్, ఎర్రోళ్ల మల్లేశం, మన్నె బెంజి రాజు, తుమ్మ లాలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**డైనమిక్,హన్మకొండ** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం హన్మకొండలోని మాధవ రెడ్డి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుర్ఘటనలో ధైర్యంగా ఉండాలని సాంత్వన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంతమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## గ్రూప్ - 1లో డీఎస్పీగా ఎంపికైన దాసరి రాహుల్‌కు ఘన సత్కారం

**డైనమిక్,నేరేడుచర్ల**



నేరేడుచర్లకు చెందిన యువకుడు దాసరి రాహుల్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ - 1 పరీక్షలో డీఎస్పీ హోదాకు ఎంపిక కావడంతో ఆదివారం నాడు స్థానిక పోలీసు అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ఎ.రవీందర్, హుజుర్‌నగర్ సీఐ చరమంద రాజు రాహుల్‌కు శాలువా కప్పి సత్కారం చేశారు. కార్యక్రమంలో రాహుల్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు. సత్కార కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ు "గ్రామీణ ప్రాంతం నుండి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన రాహుల్ యువతకు ఆదర్శం" అని అభినందనలు తెలిపారు. రాహుల్ తన విజయం వెనుక కుటుంబ సహకారం, క్రమశిక్షణ, కష్టపడి చదివిన ప్రతిఫలమని పేర్కొన్నారు.

# తురకపాలెం మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని

**డైనమిక్, ఎపి బ్యూరో** గుంటూరు నగరం సమీపంలో తురకపాలెం లో జరిగిన ఆకస్మిక మరణాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందిస్తూ మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం అందజేశారు. బాధిత కుటుంబాల తరఫున జరిగిన నష్టాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరు జేసింది. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ తురకపాలెంలో దురదృష్టవశాత్తు కొన్ని మరణాలు సంభవించాయి.మెలియోయిడోసిస్ వ్యాధి అనేది తెలియకుండా వ్యాపించింది. దానివల్లే ఈ మరణాలు సంభవించాయి.ప్రత్యేకమైన నిపుణులను ఈ ప్రాంతంలో బ్లడ్ శాంపిల్స్ కలెక్ట్ చేసి, పరీక్షించడానికి తీసుకురావడం జరిగింది. వైద్యాధికారుల పర్యవేక్షణలో 61వేల పరీక్షలు జరిగాయి.గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయించి, చికిత్సలు అందజేశాం.మీకు ఏమాత్రం జ్వరంగాని, మరి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా జి జి హెచ్ లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం తరఫునుంచి బెడ్స్, వాటర్, మెడిసిన్స్ అని సౌకర్యాలు ఏర్పాటు చేసాం.అడిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేసింది. మరణించిన కుటుంబాలలో చాలావరకు కుటుంబ పెద్దలు, మధ్య వయస్కులు కూడా ఉన్నారు. ఇంకేదైనా ఉద్యోగ, ఉపాధి సహకారం కావాలన్నా గాని మేము పరిష్కరించేలా చూస్తాము.



ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ తురకపాలెం తరహాలో అనారోగ్యాలు ప్రబలినప్పుడు కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉంది. ఆరోగ్యంపై అవగాహన లేక కొందరు ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి, డయాగ్నోసిస్ ఆలస్యం కావడం వలన పరిస్థితి చేయి జారిపోయిన ఘటనలు ఏర్పడ్డాయి. కొద్దిరోజుల క్రితమే మరో మహిళ కూడా ఈ తురకపాలెంలో మరణించడం జరిగింది అయితే, ఆమె వేరే అనారోగ్య కారణాల వల్ల చనిపోయినప్పటికీ మానవతా దృక్పథం కొద్దీ ఆమెకు కూడా సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నాము. అనారోగ్య సమస్యలు ఇక్కడ ప్రజలినప్పుడు రాష్ట్రస్థాయి నుంచి నిపుణుల నేతృత్వంలో పర్యవేక్షణ, కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము.మా ఈ ప్రయత్నానికి అన్ని రకాలుగా సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టర్ తమీం అన్సారియా , ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , డిఎంహెచ్ఓ రోజా , నియోజకవర్గ అబ్జర్వర్ వందనాదేవి , ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరి అంత:శాంతితోనే ప్రపంచశాంతి సాకారం





**ప్రేమ, కరుణ, జ్ఞానం, విలువలే జీవన విధానం కావాలి**

**బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సమ్మిట్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**డైనమిక్, ఎపి బ్యూరో** బాహ్య ప్రపంచంలో ఎంత పురోగతి సాధించినా ప్రతిఒక్కరి అంత:శాంతితోనే అసలైన శాంతి సాధ్యమని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ, జ్ఞానం, విలువలే జీవనవిధానం కావాలని తద్వారానే వసుధైక కుటుంబకం లక్ష్యాన్ని చేరుకో గలమని ఆకాంక్షించారు. రాజస్థాన్ మౌంట్ అబూలోని బ్రహ్మకుమారీస్ సంస్థ ముఖ్య కేంద్ర కార్యాలయంలో ప్రపంచ ఐక్యత, విశ్వాసం అంశాలపై జరుగుతున్న 'యూనిటీ అండ్ ట్రస్ట్' గ్లోబల్ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మనలో శాంతి ఉంటేనే కుటుంబానికి, సమాజానికి, ప్రపంచానికి అదే శాంతిని పంచగలుగుతాం అన్నారు.

సాంకేతికత అద్భుత పురోగతి సాధించిన ఈ యుగంలో మనిషి విజ్ఞానపరంగా ఎంతో ఎదిగినా.. చాలామంది మనశ్శాంతిని కోల్పోతున్న విషయాన్ని గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలు, టీవీ మాధ్యమాలు, సోషల్ మీడియా ప్రశాంతతను చెదరగొడుతున్నాయన్న జీవీ అలాంటి సమయంలో అంత:శాంతి సాధించడం అత్యవసరం అని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీస్ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న రాజయోగ ధ్యానం ఆ శాంతిని పొందేందుకు అత్యుత్తమ మార్గమని తెలిపారు. 1990ల్లో శివబాబా ఆశీస్సులు లభించాయని, 15 ఏళ్ల క్రితం మౌంట్ అబూకి వచ్చి బ్రహ్మకుమారీస్ జ్ఞానాన్ని తెలుసుకున్నప్పటి నుంచి జీవితంలో గొప్ప మార్పు వచ్చిందని, సవాళ్లను చిరునవ్వుతో ఎదుర్కొనే ధైర్యం లభించిందని చెప్పారు. మురళీ ద్వారా శివబాబా ఎప్పటికప్పుడు అందిస్తున్న సందేశం తన జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్న ఆయన బ్రహ్మ కుమారీ ఈశ్వరీ విశ్వవిద్యాలయం ప్రేమ, కరుణ, శాంతి, విలువలను ప్రపంచమంతా వ్యాప్తి చేస్తోందన్నారు. మన మనస్సుల్ని ఆ విలువలతో నింపుకుంటేనే సమాజం మారుతుంది. ప్రతి ఒక్కరూ ప్రేమ, జ్ఞానం, విలువలతో నిండిన ప్రశాంత జీవనానికి ఉదాహరణగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సీనియర్ సభ్యులు, మృత్యుంజయ్ భాయ్ బృందం, అనేక మంది ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు.


# బలహీనమవుతున్న ప్రజల బ్రహ్మాస్త్రం

**ఘనంగా ఆర్టీఐ అమలు దినోత్సవం**

**హాజరైన ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్**

**సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా,, కొండగుర్ల కమలాకర్**

**డైనమిక్,కొమరం భీమ్ ఆసిఫాబాద్ బ్యూరో** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్ట అమలు దినోత్సవాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ ఆక్టివిస్టు ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్, సహ రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ హాజరై మాట్లాడుతూ ప్రజల చేతిలో శక్తివంతమైన ఆర్టీఐ అస్త్రం బలహీనమవుతుందని అన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్క పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం సాధ్యమన్నారు కానీ సహ చట్టం దేశంలో అమలు నేటితో 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, సహ చట్టం అమలులో, చట్టబలోపేతంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందన్నారు. గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం లేదన్నారు. సెక్షన్ 4 (1) (బి) ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన 17 అంశాలు సమాచారం అందుబాటులో ఉండడం లేదన్నారు. చట్ట నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు పిఐఓ, ఏపీఐవో లు సమాచారం అందించడం లేదన్నారు. దరఖాసుదారుల, ఆర్టీఐ కార్యకర్తల



వివరాలు బహిర్గతం అవుతున్నాయని, దానితో వారిపై దాడులు మరియు ఇతరపరంగా నష్టాలు చేకూరుతున్నాయని అన్నారు. దరఖాస్తుదారుల రక్షణ కొరకు గల మెమో నెంబర్: 33086 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ సెక్షన్ 20 ప్రకారం అనుసరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్ర కమిషనర్ సుప్రీం కోర్టు తీర్పులు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పులు, రాజ్యాంగబద్ధమైన ఇతర చట్టాలను ప్రమాణికం చేసుకొని రూల్ ఆఫ్ ల ప్రకారం ఏపీఐవో, పిఐఓ, ఏవో పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సహ చట్టబలోపితం కొరకు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఆర్టీఐ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇట్టి కమిటీలలో సామాజిక కార్యకర్తలకు చోటు కల్పించి చట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహ చట్టం రక్షణ కొరకు, దరఖాస్తు దారుల, ఆర్టీఐ కార్యకర్తల పరి రక్షణ కొరకు, ప్రజల రాజ్యాంగ బద్ధమైన హక్కుల కొరకు ప్రతి ఒక్క ఆర్టీఐ, సామాజిక కార్యకర్తలు, మేధావులు ఒకే వేదిక పైన వచ్చి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.రోడ్ సేఫ్టీ కోసం ఆర్టీఐ కార్యకర్త అజీమ్ పేరుతో దరఖాస్తుల ఆవిష్కరణఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్టీఐ కార్యకర్త అజీమ్ పేరుతో జాగృతి యువ మంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన సమాచార హక్కు చట్ట దరఖాస్తు పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా అడ్వైజర్ రామ్టెంకి కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, డివిజన్ జాయిన్ సెక్రటరీ అఖిలేష్, ఆర్టీఐ కార్యకర్త శరత్ చంద్ర, మండల ఉపాధ్యక్షులు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు విజ్ఞాన కేంద్ర నిర్మాణానికి భూరి విరాళం



**డైనమిక్, ఎపి బ్యూరో** నరసరావుపేట కు సమీపంలో ఉన్న ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామానికి చెందిన గుంటూరు వాసి కొరిటాల శేషగిరిరావు నిర్వహిస్తున్న కొరిటాల ఇందిరా శేషగిరిరావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున పల్నాడు విజ్ఞాన కేంద్రానికి 10 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని చేసిన వాగ్దానంలో భాగంగా ఆదివారం 2 లక్షల రూపాయలు చెక్కును ట్రస్టు సభ్యులు వై రాధాకృష్ణ చేతికి అందజేశారు... గతంలో వారు చదువుకునే పేద విద్యార్థులు అనేకమంది కి స్కాలర్షిప్లు ఇచ్చారు. అనేక విద్య వైద్య సంబంధమైన సేవా సంస్థల నిర్మాణానికి, కార్యక్రమాలకు ఎన్నో భూరి విరాళాలు అందజేశారు... అభ్యుదయ సేవా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం పల్నాడు జిల్లా కేంద్రంలో మనం చేపట్టిన విజ్ఞాన కేంద్ర నిర్మాణం జయప్రదం కావాలని, మరో నెల రోజుల్లోపు పూర్తి చేయబోతున్న ఆడిటోరియం శ్లాబ్ నాటికి పూర్తి సహకారం అందుచేస్తానని తెలియజేశారు. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ తరఫున వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## నూజివీడు సీడ్స్ లిమిటెడ్ గ్రూప్ వ్యవస్థాపకుడు మండవ వెంకటరామయ్య సంస్మరణ సభలో ఏలూరు ఎంపీ



**డైనమిక్, ఎపి బ్యూరో** గత నెల సెప్టెంబర్ 22న మరణించిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) గ్రూప్ వ్యవస్థాపకుడు మండవ వెంకటరామయ్య సంస్మరణ సభ ఆదివారం " సెలబ్రేషన్ ఆఫ్ లైఫ్" పేరుతో హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండవ వెంకటరామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రైతు బాంధవుడిగా అనేక అవార్డులు, ప్రశంసలు పొందిన మండవ వెంకటరామయ్య 1973లో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ స్థాపించారు. మండవ ఫౌండేషన్ ద్వారా పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్న వెంకటరామయ్య రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో కూడా భాగస్వామి అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు ఏలూరు జిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని తన స్వగ్రామం తుక్కులూరుతో పాటు ఆగిరిపల్లి గ్రామంలో పలు పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. మండవ వెంకటరామయ్య నివాళి కార్యక్రమానికి హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు, వ్యవసాయ రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుతం ఎన్ఎస్ఎల్ గ్రూప్ కు సీఎండీగా వ్యవహరిస్తున్న ఆయన పెద్ద కుమారుడు ప్రభాకరరావును ఎంపీ పరామర్శించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట




**డైనమిక్,కారంపూడి**

కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల్ల అడవుల్లో స్వయంభుగా వెలిసిన శ్రీ ధన మల్లేశ్వర స్వామి దేవాలయం లో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ధన మల్లేశ్వర స్వామి వారి ధ్వజస్తంభం పున:ప్రతిష్ట చేశారు. వేద పండితులతో ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. మండలంలోని వేలాదిమంది భక్తులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు.



# ఏసోబు స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు**



**దైనమిక్, చివ్వేంల** సిపిఎం సీనియర్ నాయకుడు, చివ్వేంల తొలి ఎంపీపీ ఇట్టమల్ల ఏసోబు మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్రంలో ఏసోబు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.

ఎర్రజెండాకు కట్టుబడి జీవించిన నాయకుడు ఎర్రజెండా ఆశయాలకు అంకితభావంతో పనిచేసిన ఏసోబు నిజమైన కమ్యూనిస్టు అని జాన్ వెస్లీ పేర్కొన్నారు.

శత్రువులు ఎన్ని బెదిరించినా వెనుకడుగు వేయని ధైర్యవంతుడని, వ్యవసాయ కార్మికులు, రైతుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడని తెలిపారు.

చివ్వేంల మండల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరవలేనిదని అన్నారు.

**దేశంలో కుల వివక్షత రాజ్యమేలుతోంది**

దేశంలో బిజెపి పాలనలో కుల వివక్షత పెరుగుతోందని ఆయన విమర్శించారు. హర్యానాలో ఆత్మహత్య చేసుకున్న ఏపీకి చెందిన ఐపిఎస్ అధికారి వై. పూరన్ కుమార్ ఘటన పోలీసు వ్యవస్థలో దాగి ఉన్న కులాధిపత్యాన్ని బహిర్గతం చేసిందని తెలిపారు. "ఒక ఉన్నత స్థాయి అధికారి కూడా కుల వివక్షకు బలి అయితే సాధారణ ప్రజలకు న్యాయం ఎక్కడ?" అని ఆయన ప్రశ్నించారు.

**పాసిజం మళ్ళీ తలెత్తుతోంది – కమ్యూనిస్టులు సిద్ధం కావాలి**

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ు "ఏసోబు నిజమైన పార్టీ సైనికుడు. 1987లో జనరల్ స్థానంలో పోటీ చేసి దొరపై గెలుపొందిన ధైర్యవంతుడు. ఆయన ఎర్రజెండా కోసం చివరి వరకు పోరాడారు," అని అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో పాసిజం మరో రూపంలో తలెత్తుతోందని, దాన్ని ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**ప్రజా ఉద్యమాలు ప్రబలంగా మారబోతున్నాయి**

ప్రజలపై పెట్టుబడిదారీ వర్గం మోపుతున్న భారాలను ఎదుర్కొనే సమయం వచ్చిందని నాయకులు పేర్కొన్నారు. ఏసోబు ఆశయాలతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, ఆయన స్ఫూర్తి పార్టీని మరింత బలపరుస్తుందని అన్నారు. ఏసోబు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**నివాళులు అర్పించిన సిపిఎం నేతలు**

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, డీజీ నర్సింగరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, కందాల శంకర్ రెడ్డి, ఇట్టమల్ల స్టాలిన్, దేవరకొండ యాదగిరి, పేరుమల్ల రాజారావు, కంభంపాటి రాము తదితరులు పాల్గొన్నారు. ఏసోబు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.

# కొనుగోలు కేంద్రాలెక్కడ?

**నిర్మల్ జిల్లాలో ఇంకా తెరుచుకోని మక్కల కొనుగోలు సెంటర్లు**

**చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు**

**బహిరంగ మార్కెట్‌లో దక్కని మద్దతు ధర**

**అందినకాడికి దండుకుంటున్న దళారులు, వ్యాపారులు**

**క్వింటాలు మక్కలు రూ.1900లకే కొనుగోలు**

**వేలాది రూపాయలు నష్టపోతున్న రైతులు**



**నిర్మల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మక్క రైతులకు కష్టాలు తప్పడం లేదు. రెండేళ్లుగా మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వం చేతులెత్తేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. దీంతో ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటకు మద్దతు ధర దక్కక నష్టపోతున్నారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపో వడంతో రైతుల కష్టాన్ని దళారులు, ప్రైవేట్ వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోతుండడంపై రైతులు మండిపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ వానకాలం సీజన్‌లో 16వేల ఎకరాల్లో రైతులు మక్కజొన్న పంటను సాగు చేశారు. జిల్లాలో ఈ సారి 4,800 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అధిక వర్షాలతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. చాలా చోట్ల తెంపి ఆరబెట్టిన మక్క కంకులు కూడా తడిసిపోయాయి. కొన్ని చోట్ల కంకులకు మొలకలు వచ్చాయి. మిగిలిన పంటనైనా అమ్ముదామంటే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. ఇదే అదునుగా దళారులు, ప్రైవేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా పంటకు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని నిర్మల్, సోన్, దిలావర్‌పూర్, నర్సాపూర్(జీ), లక్ష్మణచాంద, సారంగాపూర్, ఖానాపూర్ మండలాల్లో మక్కపంట చేతికి రాగా, రైతులు మక్కలను రోడ్లపై ఆరబెట్టి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు తెరుస్తారోనని ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే మక్క రైతులకు క్వింటాలుకు రూ.330 బోనస్ కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ప్రస్తుతం బోనస్ సంగతి దేవుడెరుగు.. అసలు మద్దతు ధరకే కాంగ్రెస్ సర్కారు ఎసరు పెట్టిందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**తగ్గిన పంట దిగుబడి**

%ఈ వానకాలం సీజన్‌లో భారీ వర్షాలు కురియడంతో దాని ప్రభావం పంట దిగుబడిపై పడింది. ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల పంట దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం ఎకరానికి 20 క్వింటాళ్ల కంటే ఎక్కువగా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. తగ్గిన పంట దిగుబడికి తోడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదంటున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మంచి నాణ్యత కలిగిన మక్కలను రూ.1800 నుంచి 1900లకు కొనుగోలు చేస్తుండగా, సాధారణ రకం మక్కలకు రూ.1500 మాత్రమే చెల్లిస్తున్నారు. మద్దతు ధరతో పోల్చితే రైతులు క్వింటాలుకు రూ.500 నుంచి 700 వరకు నష్టపోతున్నారు. ప్రస్తుతం ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసుకుంటే ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎకరానికి రూ.10వేల నుంచి 14వేల వరకు రైతులు నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్వింటాల్‌కు రూ.2,400 మద్దతు ధరను కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రూ.13 వేలు నష్టపోయిన**

ఈ వానకాలం సీజన్‌లో రెండెకరాల్లో మక్క పంట వేసిన. ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు వస్తుందని అనుకున్న. వానలతో పంట దెబ్బతిని 13 క్వింటాళ్ల చొప్పున రెండు ఎకరాలకు 26 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాలకు లేక ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1900లకు అమ్మిన. క్వింటాలుకు రూ.500 చొప్పున 13వేల నష్టపోయిన. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మక్కలు కొంటలేరు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి బాధలు లేకుండే.

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

3 ఎకరాల్లో రెండెకరాల్లో వరి, ఎకరంలో మక్కపంట వేసిన. మక్క పంటకు పెట్టుబడి ఖర్చులు రూ.10వేల వరకు కాగా, 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ సారి మక్కలకు ధర లేకపోవడంతో నష్టపోతున్నాం. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాలుకు రూ.1900 చొప్పున అమ్మిన. ప్రభుత్వమే కొనుగోలు చేస్తే రూ.10వేల వరకు అదనంగా వచ్చేవి. ఇప్పటికైనా కేంద్రాలను ఏర్పాటు చేసి మక్క రైతులను ఆదుకోవాలి.

# 'ఇందిరమ్మ'కు ఉపాధిహామీ

**కైలాస్‌నగర్:** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఆ శించిన స్థాయిలో ముందుగుసాగడం లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులకు ఆర్థికభారం త గ్గించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ స్కీంకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చే సింది. తాజా నిర్ణయంతో జాబ్‌కార్డు కలిగిన కూ లీలకు అదనపు ప్రయోజనం కలిగి ఆర్థిక సాంత్వన చేకూరనుంది. సర్కారు నిర్ణయంపై ఇందిరమ్మ లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి ప్రభుత్వం 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేసింది. ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5లక్షల చొప్పున చెల్లిస్తోంది. ఇళ్ల నిర్మాణ దశలను అనుసరించి బిల్లులు చెల్లించనుంది. బేస్మెంట్ దశలో రూ.లక్ష, గోడల నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష, స్లాబ్ లెవల్ వరకు పూర్తయితే రూ.2లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగాక రూ.లక్ష చొప్పున నాలుగు విడతల్లో అందజేస్తోంది. లబ్ధిదారులు ఆర్థి కంగా ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.లక్ష చొ ప్పున తక్షణమే ఆర్థికసాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానించాలని నిర్ణయం తీసుకుంది. తద్వారా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని భావిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం



చేసింది. ఉపాధి కూలీలకు 90రోజుల పనిదినాలు కల్పించాలని నిర్ణయించింది. రోజుకు రూ.307 చొప్పున 90రోజుల పనిదినాలకు గాను రూ.27,630 వారికి అదనంగా లబ్ధి చేకూర్చాలని భావిస్తోంది. అయితే బేస్మెంట్ స్థాయి వరకు 40 రోజులు, లెంటల్ స్థాయి వరకు 30 రోజులు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో 20రోజుల పాటు పని కల్పించనుంది. ఒకవేళ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే బేస్మెంట్ వరకు నిర్ణీత 90రోజుల పనిదినాలు పూర్తయితే మిగతా పనిదినాలను వచ్చే ఆర్థికసంవత్సరంలో ఇచ్చే వెసులుబాటు కల్పించింది. కూలీల వేతనాల చెల్లింపు కోసం నిర్మాణ పనుల్లోని మూడు దశల్లో లబ్ధిదారుడి ఫొటోలు తీసుకుని వాటిని ఆన్‌లైన్‌లో హౌసింగ్‌శాఖ అధికారులు అప్‌లోడ్ చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత పంచాయ తీ సెక్రటరీ దాన్ని ధ్రువీకరించినట్లయితే దాని ఆధారంగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో బిల్లులు జమకానున్నాయి. తద్వారా లబ్ధిదారు ఇంటి నిర్మాణాన్ని వేగవంతం చేసుకోవడంతో పాటు కూలీలకు చెల్లించే ఆర్థికభారాన్ని తగ్గించుకోన్నారు.

## చిలుకూరు మండలంలో శుభకార్యక్రమాల్లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**దైనమిక్,చిలుకూరు** మండల కేంద్రంలో శ్రీరామ్ బైక్ మెకానిక్ వర్క్స్ %డ% ఫోమ్ వాటర్ సెంటర్ ను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయడం కంటే స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని,యువత స్వయం సమృద్ధి సాధించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో కట్టెకోల సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు,బాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు. షేక్ సోంద్ మియా, పుల్లారావు,మండల నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో తిహారిక్%-%సంధ్యల వివాహ మహోత్సవం ఘనంగా



**దైనమిక్,నేరేడు చర్ల** మిర్యాలగూడ ఏఆర్సి ఫంక్షన్ హాల్‌లో నేరేడుచర్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రంథాలయ సమితి అధ్యక్షులు గుర్రం మార్కండేయ %-% జయంతి కుమారుడు తిహారిక్ %-% సంధ్యల వివాహ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, తాళ్ళ నరేందర్ రెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులపై కసరత్తు

**మహబూబ్‌నగర్:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రద్దుతో ఆశావహుల్లో నైరాశ్యం అలుముకుంది. ఇదే క్రమంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టడం.. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న డీసీసీ అధ్యక్ష పీఠాల భర్తీకి కసరత్తు ప్రారంభించడంతో పార్టీలో మళ్లీ సందడి మొదలైంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఖరారుకు సంబంధించి ఏఐసీసీ పరిశీలకులుగా నియమితులైన వారు జిల్లాల బాట పట్టారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల పరిశీలకుడు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి శనివారం పాలమూరుకు చేరుకున్నారు. ముందుగా నారాయణపేటలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌కు చేరుకుని స్థానిక నేతలతో ముచ్చటించారు. ఆదివారం నుంచి ఈ రెండు జిల్లాల్లో అభిప్రాయాల సేకరణతో పాటు డీసీసీ అధ్యక్షుల ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అదేవిధంగా మరో పరిశీలకుడు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి ఆదివారం నాగర్‌కర్నూల్, 14న వనపర్తి, 16న జోగుళాంబ గద్వాలలో పర్యటించనున్నారు.

**నవంబర్‌లో ఖరారయ్యే అవకాశాలు**

ఏఐసీసీ పరిశీలకులు ఆయా జిల్లాల్లో పర్యటిస్తూ డీసీసీ అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు. అదేవిధంగా అధ్యక్ష పదవులను ఆశిస్తున్న నేతల నుంచి ఈ నెల 18వ తేదీ దాకా దరఖాస్తులు స్వీకరించనున్నారు. వడబోత తర్వాత ఒక్కో జిల్లాకు ఆరుగురి పేర్లతో ఈ నెల 22వ తేదీ నాటికి అటు ఏఐసీసీ, ఇటు పీసీసీకి అందజేయనున్నారు. అనంతరం సీఎం ఇతర ముఖ్య నేతలు జిల్లా ఇన్‌చార్జిలు, ఇన్‌చార్జి మంత్రు లు, ఆయా జిల్లాల నుంచి ఎమ్మెల్యేలుగా ప్రాతిని ధ్యం వహిస్తున్న మంత్రులతో సంప్రదింపులు జరి పి సామాజిక వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్, మహిళ) వారీగా పార్టీ జిల్లా అధ్యక్ష పదవులను కేటాయించనున్నారు. మొత్తానికి వచ్చే నెల తొలివారంలో డీసీసీ అధ్యక్షులు ఖరారు కానున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఆశావహులు తాము చేసిన దరఖాస్తుల్లో పార్టీకి అందించిన సేవలు, అనుభవం, గతంలో నిర్వర్తించిన బాధ్యతలు తదితర వివరాలను స్పష్టంగా పేర్కొంటూ బయోడేటా ఇవ్వాలని పరిశీలకులు సూచిస్తున్నారు.

**జిల్లాల వారీగా పోటాపోటీ ఇలా..**

మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి డీసీసీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనతో పాటు ఈ పదవి కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకుడు ఎన్‌పీ వెంకటేష్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డీసీసీ ప్రధానకార్యదర్శి సిరాజ్‌ఖాద్రి పోటీపడుతున్నారు. వనపర్తి జిల్లాకు సంబంధించి ప్రధానంగా ముగ్గురి మధ్య పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. లక్కాకుల సతీష్, రాజేంద్రప్రసాద్, డి.కిరణ్ కుమార్ డీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో మూడు వర్గాల మధ్య డీసీసీ పదవికి పోటీ నెలకొంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వర్గంలోని గద్వాలకు చెందిన గడ్డం కృష్ణారెడ్డి, మల్దకల్ మండలానికి చెందిన పటేల్ ప్రభాకర్‌రెడ్డి.. జెడ్పీ మాజీ అధ్యక్షురాలు సరిత భర్త తిరుపతయ్య, మల్దకల్‌కు చెందిన నల్లారెడ్డి పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఏఐసీసీ నాయకుడు సంపత్‌కుమార్.. సరిత వర్గంలోని నల్లారెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉన్నారు. ప్రస్తుతం డీసీసీ అధ్యక్ష పదవిపై పార్టీ మైనార్టీ విభాగ జిల్లా అధ్యక్షుడు హబీబ్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్ రెడ్డి, కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము యాదవ్ ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది. నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి ఉన్నారు. మరికల్ మండలం తీలేరుకు చెందిన ఆయనతో పాటు మక్తల్ మండలానికి చెందిన బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి,